

సీఎంను కలిసిన రాష్ట్ర క్రీడాకారులు


# వరంగల్ వాయిస్
Evening Daily

సంపుటి : 04 | సంచిక : 18
పేజీలు : 08 | వెల: రూ.5/-

శుక్రవారం
సెప్టెంబర్ 27, 2024

www.epaper.warangalvoice.net | www.warangalvoice.net


- అధికార నేతల సేవలో పోలీసులు
- ఎక్కువవుతున్న రాజకీయ జోక్యం
- వివాదాల్లో చిక్కుకుంటున్న ఖాకీలు
- చెప్పుకోలేక మధనపడుతున్న ఉద్యోగులు
- అందిన కాడికి దండుకుంటున్న మరికొందరు



# పొలిటికల్ సెల్యూట్



నిత్యం ప్రజలకు రక్షణతోపాటు స్థానికంగా శాంతిభద్రతలను పరిరక్షించాల్సిన పోలీసులు నేడు వివాదాలకు కేంద్ర బిందువులుగా మారుతున్నారు. వారు తమ ఉద్యోగ ధర్మాన్ని మరిచి పొలిటికల్ సేవలో తరించి పోతున్నారు. పోలీస్ స్టేషన్లను అధికార పార్టీ నేతల సెటిల్ మెంట్లకు అడ్డాగా మార్చారు. అక్కడ వారు చెప్పిందే వేదం అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. తప్పును ఒప్పన్నా.. ఒప్పును తప్పన్నా అక్కడ ఉన్న పోలీస్ అధికారులు జీ హుజూర్ అనాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో సామాన్యుడు న్యాయం కోసం పోలీస్ స్టేషన్ దరిదాపుల్లోకి కూడా వచ్చే పరిస్థితి లేకుండా పోయింది. ఇందుకు ఆ పోలీస్ స్టేషన్..ఈ పోలీస్ స్టేషన్ అన్న తారతమ్యాలేమీ లేవు. నగరంలోని అన్ని పోలీస్ స్టేషన్ లలో ఇదే పరిస్థితి నెలకొంది. తెల్లారిందంటే చాలు సదరు పోలీస్ బాస్ స్థానిక పొలిటికల్ లీడర్ ఎదుట హాజరు వేసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో నీతి, నిజాయితీలకు కట్టుబడిన కొంతమంది పోలీసులు తమలో తామే మధనపడుతుంటే ఇదే అదునుగా మరికొందరు అందిన కాడికి దండుకొంటూ వివాదాలకు కేరాఫ్ అడ్రస్ గా మారుతున్నారు.

- వరంగల్ వాయిస్,
వరంగల్ ప్రతినిధి

వివరాలు2లో..

## ఉద్యోగులకు అండగా ఉంటా

అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ

మెరుగైన వైద్య సేవలు అందించాలంటూ ఆదేశం


2లో..

## అభివృద్ధికి సహకరించాలి

ఎమ్మెల్యే కడియం శ్రీహరి

కలెక్టర్ తో కలిసి అధికారులతో సమీక్ష


8లో..

## మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ

- ఆయన సేవలు చిరస్మరణీయం
- తెలంగాణ ఉద్యమంలోనూ తనదైన ముద్ర
- బీసీల ఐక్యతకు పోరాటం చేసిన మహనీయుడు
- వరంగల్ ఎంపీ కడియం కావ్య
- ఘనంగా బాపూజీ జయంతి వేడుకలు
- హాజరైన కలెక్టర్ ప్రావీణ్య


8లో..

# 'పొలిటికల్' సెల్యూట్



- అధికార నేతల సేవలో పోలీసులు
- ఎక్కువవుతున్న రాజకీయ జోక్యం
- వివాదాల్లో చిక్కుకుంటున్న ఖాకీలు
- చెప్పుకోలేక మధనపడుతున్న ఉద్యోగులు
- అందిన కాడికి దండుకుంటున్న మరికొందరు

**వరంగల్ వాయిస్, వరంగల్ ప్రతినిధి :** గతంలో ఎన్నడూ లేని విధంగా పోలీసు శాఖల్లో రాజకీయ జోక్యం మితిమీరి పోయింది. తెల్లారింది మొదలు పొద్దు గూకే వరకు సదరు పొలిటికల్ లీడర్ వెంటే పోలీస్ పెట్రోలింగ్ చేయాల్సిన పరిస్థితి నెలకొంది. నిజాయితీగా పనిచేద్దామనుకుంటున్న కొందరు పోలీస్ అధికారులు సైతం పరిస్థితుల దృష్ట్యా అధికార పార్టీకి మొగ్గు చూపుతున్నారనే అపవాదు మూటగట్టుకుంటున్నారు. మండలాలు, నియోజకవర్గ కేంద్రాలతో పాటు పట్టణ ప్రాంతాల్లో సైతం అధికార పార్టీ నేతలు, ప్రజాప్రతినిధులు పోలీసుస్టేషన్ వేదికగా సెటిల్ మెంట్ రాజకీయాలు నడిపిస్తున్నారు. కేసులు పెట్టాలన్నా, ఫిర్యాదుదారుల బాధలు వినాలన్నా మొదట వారి వెనుక ఎవరున్నారనే విషయం తెలుసుకున్నాకే కేసులు నమోదు చేసే స్థాయికి దిగజారిపోయింది. ఈ క్రమంలో ప్రత్యర్థి పార్టీలే కాకుండా సొంత పార్టీలోని వైరివర్గాల పైన తమ పలుకుబడిని ఉపయోగించి కేసుల్లో ఇరికిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. దీంతో సామాన్యుడు న్యాయం కోసం పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కాలంటేనే లాగు తడిసే పరిస్థితి నెలకొంది.

### అధికార పార్టీ కనుసన్నల్లోనే..

ఉమ్మడి జిల్లాలోని అధికార పార్టీ ప్రజాప్రతినిధుల కనుసన్నల్లోనే పోలీసులు పని చేస్తున్నారన్న విమర్శలు ఎక్కువయ్యాయి. ఆ పార్టీకి చెందిన మొదటి శ్రేణి నాయకుల నుంచి మొదలుకొని ద్వితీయ శ్రేణి నేతల వరకు పోలీసుస్టేషన్‌లే అడ్డాలుగా సెటిల్‌మెంట్లు, భూ దందాలు, బెదిరింపులకు పాల్పడుతున్నారనే ఆరోపణలున్నాయి. ఎవరైన వ్యతిరేకంగా వ్యవహరిస్తే వారిపై కేసులు పెట్టడం, పోలీస్ స్టేషన్ కు పిలిపించి థర్డ్ డిగ్రీ ప్రయోగించడం పరిపాటిగా మారింది. ఇటీవలి కాలంలో పోలీస్ మార్క్ చూపిస్తున్న దృష్యాలను వీడియో కాల్ చేసి సదరు పొలిటికల్ నాయకుడికి చూపించడం సర్వసాధారణంగా మారింది. ఎమ్మెల్యేలు నియోజకవర్గాల్లో ఎక్కడ పర్యటించినా పోలీసులు వారికి గుడ్‌మార్నింగ్ చెప్పి విధులు ప్రారంభించి గుడ్‌నైట్ వరకు వెంట తిరుగుతున్నారనే అపవాదు ఉంది. చివరకు శుభ, అశుభ కార్యక్రమాలకు వెళ్లేప్పుడు కూడా పోలీసులు వారి వెంటే ఉండడం గమనార్హం.



### వివాదాలకు కేరాఫ్ అడ్రస్..

ఉమ్మడి జిల్లాలో ఇటీవల కాలంలో పోలీసులపై అధికార పార్టీ నేతల ఒత్తిళ్లు ఎక్కువయ్యాయి. స్థానిక ప్రజాప్రతినిధులు సిఫారస్ చేసిన వారికే ఆయా నియోజకవర్గాల్లోని పోలీసుస్టేషన్‌లకు అనుకూలమైన ఎస్సైలను, సీఐలను బదిలీ చేయించుకుంటున్నారు. ఈ నేపథ్యంలో పలువురు పోలీసు అధికారులు స్థానిక ప్రజాప్రతినిధుల సిఫారసలతో పోస్టింగ్ పొందడంతో ఆ నేతలు చెప్పే ప్రతీ పనికి తల ఊపాల్సి వస్తోంది. ఉమ్మడి జిల్లాలో పోలీసు అధికారులు స్థానిక అధికార పార్టీ నేతలు చెప్పినట్లు చేస్తుండడంతో పలు వివాదాలు, విమర్శల్లో చిక్కుకుంటున్నారు. ప్రధానంగా స్థానికంగా చోటామోటా నేతలు నిర్వహించే సెటిల్‌మెంట్‌లు, భూ దందాలు, కబ్జాలు, బెదిరింపులలో పోలీసులు జోక్యం చేసుకుంటున్నారనే విమర్శలు ఎక్కువయ్యాయి. ఆ నేతలు చెప్పిన వారిపై బలవంతంగా కేసులు పెట్టడంతో పలువురు పోలీసులు వివాదాలు, విమర్శల్లో చిక్కుకుంటున్నారు. ఇలా పలువురు పోలీసు అధికారుల తీరుతో మొత్తం పోలీసుశాఖపైనే మచ్చ వస్తోంది.

### పొలిటికల్ రికమండేషన్..

శాంతిభద్రతల పర్యవేక్షణలో నిజాయితీ, చిత్తశుద్ధి, పనితీరే లక్ష్యంగా పోలీసు శాఖలో ఒక్కప్పుడు పోస్టింగ్‌లు ఇచ్చేవారు. బదిలీలు, పోస్టింగ్‌ల ప్రక్రియలోనూ ఆ శాఖ ఉన్నతాధికారులు ఇంటలిజెన్స్ ద్వారా నివేదికలు తెప్పించుకుని వారి పనితీరు ఆధారంగా పోస్టింగ్‌లు ఇచ్చేవారు. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి పూర్తిగా మారిపోయింది. ఇప్పుడు అధికార పార్టీ నేతలకు అనుకూలంగా ఉండే వారికే పోస్టింగ్‌లు ఇచ్చే అవకాశం వచ్చింది. అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యేల సిఫారస్ లేఖలతోనే ఎస్సై, ఇన్ స్పెక్టర్, ఏసీపీ లాంటి కీలక పోస్టుల నియామకాలు, బదిలీలు సాగుతున్నాయి. సిఫారస్ లేఖలు, పొలిటికల్ ప్రెషర్‌తో పోలీసులు వివాదాల్లో చిక్కుకుంటుండగా శాంతి భద్రతల పరిరక్షణలో అధికార పార్టీ నేతల ప్రమేయమే ఎక్కువగా ఉంటున్నట్లు విమర్శలు వస్తున్నాయి.

### సామాన్యుడికి అందని న్యాయం..

కొందరు పోలీసులైతే ప్రజల శాంతిభద్రతల కంటే ఎమ్మెల్యేలు, ఇతర అధికార పార్టీ ప్రతినిధులు పలుకుబడి ఉన్న నాయకుల కనుసన్నల్లోనే ఎక్కువగా పని చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో అసలు రాజకీయాలతో ఏ మాత్రం సంబందంలేని ఒకరికి పోలీసులు ఎదురేగి స్వాగతం పలుకడం, వారితో గంటలు గంటలు చర్చించడం వివాదాస్పదంగా మారుతోంది. ఆయన కనుసన్నల్లోనే సెటిల్ మెంట్ల దందాలు చేస్తూ అందిన కాడికి దండుకుంటున్నారన్న విమర్శలున్నాయి. సదరు వ్యక్తి చెబితే తప్ప కేసు పెట్టలేని పరిస్థితి నెలకొంది. దీంతో సామాన్య ప్రజలకు న్యాయం అందని ద్రాక్షగా మారింది.

# ఉద్యోగులకు అండగా ఉంటా

## అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ

## మెరుగైన వైద్య సేవలు అందించాలంటూ ఆదేశం



**వరంగల్ వాయిస్, ములుగు :** ములుగు జిల్లా తాడ్వాయి రేంజ్, గంగారం సెక్షన్ పరిధిలోని దామరవాయి బీట్ –2 లోని అటవీ ప్రాంతంలో దుండగుల దాడిలో గాయపడి, ములుగు రోడ్ లోని గార్డియన్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ వినోద్ కుమార్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ శరత్ చంద్రలను అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ పరామర్శించారు. శుక్రవారం మధ్యాహ్నం గార్డియన్ హాస్పిటల్ కు చేరుకున్న ఆమె నేరుగా చికిత్స పొందుతున్న వార్డులోకి వెళ్ళి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. దుండగులతో ఘర్షణకు దారి తీసిన పరిస్థితులను డీఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్ మంత్రి సురేఖకు వివరించారు. చికిత్స పొందుతున్న అటవీ అధికారుల కుటుంబ సభ్యులతో మాట్లాడి వారిని ఓదార్చారు. ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని వారికి భరోసానిచ్చారు. వారికి జరిపిన పరీక్షలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్యాధికారులతో చర్చించారు. మెరుగైన చికిత్సను అందించాలని వారికి సూచించారు. వారు పూర్తిగా కోలుకునే దాకా పరిస్థితిని నిరంతరం సమీక్షించాలని డీఎఫ్ఓను మంత్రి సురేఖ ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ, అటవీ సంపద పరిరక్షణే ధ్యేయంగా సైనికుల్లా పోరాడుతున్న అటవీ అధికారులు, సిబ్బందిని ఇబ్బందులకు గురిచేసేవారు ఏ స్థాయిలో ఉన్నా ఉపేక్షించబోమని తేల్చి చెప్పారు. అడవుల పరిరక్షణే ధ్యేయంగా శ్రమిస్తున్న అటవీ సిబ్బందిని కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. అటవీ అధికారులపై జరుగుతున్న దాడులు, వారు క్షేత్రస్థాయిలో ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ఎప్పటికప్పుడు సమీక్ష చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. ఈ దిశగా చేపట్టాల్సిన సంస్కరణలపై సీఎం రేవంత్ రెడ్డి, అటవీశాఖ ఉన్నతాధికారులతో చర్చిస్తానని మంత్రి తెలిపారు. అటవీ అధికారులపై దాడికి తెగబడిన వారిపై హత్యాయత్నం కేసు నమోదు చేసి, కఠిన శిక్షలు పడే విధంగా చర్యలు చేపడతామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు.



# శరన్నవరాత్రి మహోత్సవాలకు రండి

## సీఎంను ఆహ్వానించిన భద్రకాళి దేవస్థానం ఈఓ

## ఉత్సవాల గోడ పత్రిక ఆవిష్కరణ

**వరంగల్ వాయిస్, వరంగల్ :** అక్టోబర్ 3నుంచి 13వరకు నగరంలోని సుప్రసిద్ధ భద్రకాళి దేవస్థానంలో అత్యంత వైభవోపేతంగా నిర్వహించనున్న నవరాత్రి ఉత్సవాలకు రావాల్సిందిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.శేషుభారతి, ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు ఆహ్వానించారు. శుక్రవారం జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డితో కలిసి ఉత్సవాలకు రావాల్సిందిగా ఆహ్వానం అందించారు. ఈ సందర్భంగా నవరాత్ర ఉత్సవాల వాల్ పోస్టర్ ను సీఎం చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం భద్రకాళి అమ్మవారి చిత్ర పటాన్ని ముఖ్యమంత్రికి అందజేశారు. అమ్మవారి లడ్డూ ప్రసాదాలను అందించి ఆశీర్వచన పలికారు. ఈ కార్యక్రమంలో ఆలయ సీనియర్ అసిస్టెంట్ హరినాథ్, భద్రకాళి దేవస్థానం అద్దాల మహల్ పూజారి గండికోట రామచంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## నిలిచిన మురుగు నీరు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** జిల్లా కేంద్రంలోని పెద్దమ్మగడ్డలోని బొల్లం ట్విన్ టవర్స్ అపార్ట్ మెంట్ ముందు భారీగా వర్షపు నీరుతో పాటు, డ్రైనేజీ లీకై మురుగు నీరంతా పెద్దఎత్తున నిలిచిపోయింది. దీంతో అపార్ట్ మెంట్ లో నివసించే దాదాపు 40 కుటుంబాల వారు తరుచుగా డెంగీ, మలేరియా, వైరల్ ఫీవర్ల బారిన పడుతున్నారు. కాబట్టి, మున్సిపల్ సిబ్బంది, అధికారులు తక్షణమే స్పందించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని బొల్లం ట్విన్ టవర్స్ అపార్ట్ మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బి. జీవన్ కుమార్ మున్సిపల్ అధికారులను కోరారు.

## మండల విద్యాధికారిగా శ్రీదేవి బాధ్యతల స్వీకరణ



**వరంగల్ వాయిస్, కాటారం :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థపై పూర్తిస్థాయిలో మండల విద్యాశాఖ అధికారుల నియామకాలు చేపట్టింది. అందులో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం మండల విద్యాధికారిగా ఐ.శ్రీదేవి నియమితులయ్యారు. కాగా, శుక్రవారం శ్రీదేవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ శ్రీదేవిని కలిసి మండల పీఆర్టీయూ టీఎస్ ఉపాధ్యాయులు శాలువాతో సత్కరించి, పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు ఎ.రవీందర్, ప్రధాన కార్యదర్శి అనపర్తి తిరుపతి, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు ఎన్ సురేష్ రావు, జిల్లా ఉపాధ్యక్షుడు పి.శ్రీనివాస్ రెడ్డి, భగవాన్ రెడ్డి, కాటారం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**వరంగల్ వాయిస్, కాటారం :** పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కాటారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి అడ్డూరి బాబు పిలుపునిచ్చారు. శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని పలు వీధులలో స్వచ్ఛతా హి కార్యక్రమాన్ని చేపట్టారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ఆరోగ్యంగా ఉంటారని, ప్రజలందరూ అర్థం చేసుకొని సహకరించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా మురుగు నీటి గుంతలు, నిల్వ ఉన్న నీటిని పారబోశారు. ఈ కార్యక్రమాన్ని వైద్య ఆరోగ్య సిబ్బంది చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వీరస్వామి, పంచాయతీ కార్యదర్శి షఫీర్ ఖాన్, ఏఎన్ఎం శ్యామలత, అంగన్వాడీ టీచర్ సుశీల, గ్రామ పంచాయతీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక



**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** పర్వతగిరి మండల నూతన ప్రెస్ క్లబ్ కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. పూర్వ అధ్యక్షుడు కొల్లూరి నాగరాజు గౌరవ అధ్యక్షతన ఏర్పడిన కొత్త కమిటీకి అధ్యక్షులుగా ముదరకోళ్ల నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా గొల్లపల్లి సంతోష్ కుమార్, ఉపాధ్యక్షులుగా ఎండి అజీమ్, కర్మిల్లా దుర్గారావు, సహా కార్యదర్శి మునిగే శ్రీకాంత్, కోశాధికారి నాగుల రాజు, ముఖ్య సలహాదారులు చిదురాల వేణుగోపాల్, ఇస్లావత్ దేవేందర్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాగా, నూతన కమిటీకి మిగితా సభ్యులు, అధికారులు, రాజకీయ నాయకులు అభినందనలు తెలిపారు.

# వయోవృద్ధులు మార్గదర్శకులు

### అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి




**వరంగల్ వాయిస్, హణుమకొండ :** వయో వృద్ధులు మన జీవితానికి మార్గదర్శకులని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎ.వెంకట్ రెడ్డి అన్నారు. వయో వృద్ధుల వారాంతపు అవగాహన కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం పద్మశ్రీ నేరెళ్ల వేణు మాధవ్ కళా ప్రాంగణం నుంచి హనుమకొండ బస్ స్టేషన్ వరకు వాకథాన్ కార్యక్రమం జిల్లా మహిళలు, పిల్లలు, వయో వృద్ధులు, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. అనంతరం జిల్లా సంక్షేమ అధికారి బి.రాజమణి అధ్యక్షతన హనుమకొండ బస్ స్టేషన్ లో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ మన తాతలు తండ్రుల నుంచి మనకు తెలియని విషయాలు ఎన్నో తెలుసుకున్నామని, వారు జ్ఞాన సంపున్నులని, వారు వారి జీవిత అనుభవ సత్యాలే నేడు మార్గదర్శకంగా నిలిచాయన్నారు. అయితే ప్రస్తుత సమాజం అభివృద్ధి దిశలో ముందడుగు వేస్తున్న క్రమంలో మనిషి యాంత్రిక జీవితానికి అలవాటుపడి మానవ విలువలను మరచి వయో వృద్ధులను చిన్న చూపు చూడడం, తల్లి తండ్రులను పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. తల్లి తండ్రులను పట్టించుకోలేని కుమారులు ఎవరైనా ఉంటే సీనియర్ సిటిజన్ ట్రిబ్యునల్ బెంచ్ ను ఆశ్రయిస్తే సత్వర చర్యలు తీసుకుంటామని, ప్రభుత్వ పరంగా అందాల్సిన పథకాలు అమలయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు. సీనియర్ సిటిజన్ ట్రిబ్యునల్ బెంచ్ మెంబర్ డాక్టర్ కరుకాల అనితా రెడ్డి మాట్లాడుతూ వయో వృద్ధుల పోషణ చట్టం ప్రకారం తల్లి తండ్రులను పట్టించుకోనివారు ఉంటే ట్రిబ్యునల్ బెంచ్ ను సంప్రదించాలని, పోషణ ఖర్చు సెక్షన్ 2 (బి) ప్రకారం ఆహారం, దుస్తులు, నివాసం, వైద్య సహాయం, చికిత్సకు అవసరమైన మొత్తాన్ని పోషణ ఖర్చుల నిమిత్తం వారికి అందించేలా ట్రిబ్యునల్ చర్యలు తీసుకుంటుందని తెలిపారు. జిల్లా సంక్షేమ అధికారి బి.రాజమణి మాట్లాడుతూ వయోవృద్ధుల అవగాహన కార్యక్రమం ఈ నెల 25 నుంచి అక్టోబర్ 1వరకు వివిధ రూపాలలో నిర్వహిస్తున్నామని అక్టోబర్ 1న జిల్లా స్థాయిలో అవగాహన సదస్సు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ వరంగల్ డిపో మేనేజర్లు భూక్య ధరంసింగ్, వి.మోహన్ రావు, డిప్యూటి ఆర్ఎంవో కేశరాజు భానుకిరణ్, సూపరింటెండెంట్ జి.లక్ష్మీకాంత్ రెడ్డి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు కజాంపురం దామోదర్, సీడీపీఓ విశ్వజ, ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎస్.ప్రవీణ్ కుమార్, ఐసీడీఎస్ సూపర్ వైజర్లు వంచ రాజ్యలక్ష్మి, కవిత, సృజన, జ్యోతి, వయో వృద్ధుల సంక్షేమ సంఘ నాయకులు పీఎల్ఎన్ రావు, పెండ్యాల బ్రహ్మయ్య, సరళ పగడాల, తెరాల యుగేంధర్, ఎఫ్ఆర్వో రవికృష్ణ, రజిత, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు చల్లా పరామర్శ



**వరంగల్ వాయిస్, పరకాల :** పట్టణంలో వివిధ కారణాలతో మృతి చెందిన మోరే సాంబయ్య, ఏకు రాజమౌళి, బండి సదానందం గౌడ్ కుటుంబాలను పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారి మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. బాధితుల కుటుంబాలకు అన్ని విధాలుగా ఆదుకుంటామని మాజీ ఎమ్మెల్యే తెలిపారు. అలాగే ఆత్మకూరు మండలం పెద్దాపూర్, గూడేప్పాడు గ్రామాల్లో ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన మృతుల కుటుంబాలను పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే తెలిపారు. అదేవిధంగా గుడెప్పాడ్ మాజీ ఉప సర్పంచ్ వీసం శ్రీనివాస్ రెడ్డి రోడ్డు ప్రమాదంలో గాయపడగా మాజీ ఎమ్మెల్యే పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పెద్దాపూర్ గ్రామంలో ఒర్రె స్వామి, గోనే కమలమ్మ, గూడెప్పాడ్ గ్రామంలో మేక సరోజన, తీనేటి లక్ష్మి మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు యూత్ నాయకులు తదితరులు ఉన్నారు. ఈ కార్ర్యమంలో ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహిత మున్సిపాలిటీయే లక్ష్యం




**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** స్థానిక మన్సిపాలిటీని ప్లాస్టిక్ రహిత మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మున్సిపల్ కమిషనర్ రవీందర్ విజ్ఞప్తి చేశారు. జిల్లా కేంద్రంలో మున్సిపల్, మెప్మా సిబ్బంది స్వచ్ఛతా..హీ సేవా కార్యక్రమంలో భాగంగా సిబ్బంది వినూత్నంగా ప్లాస్టిక్ , గోనే సంచులను ధరించి ప్ల కార్డులు ప్రదర్శిస్తూ వినూత్నంగా ర్యాలీ నిర్వహించారు. ప్లాస్టిక్ వాడకాన్ని నిర్మూలించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పట్టణంలోని పౌరులు పర్యావరణ పరిరక్షణకు పాటు పడేందుకు ప్లాస్టిక్ వాడకాన్ని నివారించి గోనె సంచులను వినియోగించుకోవాలని, తమ ఇంటితో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే రోగాల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉండవచ్చున్నారు. ఈ ర్యాలీలో మున్సిపల్, మెప్మా సిబ్బంది, రవీందర్, మున్సిపల్ కమిషనర్ పాల్గొన్నారు.

# రావణవధను ఘనంగా నిర్వహిస్తాం



**వరంగల్ వాయిస్, రంగశాయిపేట :** అక్టోబర్ 12న విజయదశమి సందర్భంగా రంగశాయిపేటలోని మహంకాళి గుడి ఆవరణలో రావణవధ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తామని రంగశాయిపేట దసరా ఉత్సవ సమితి అధ్యక్షుడు గుండు పూర్ణచందర్ తెలిపారు. శుక్రవారం కాంక్ష కన్వెన్షన్ లో రంగశాయిపేట దసరా ఉత్సవ సమితి సమావేశం ఉత్సవ సమితి అధ్యక్షుడు గుండు పూర్ణచందర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా గుండు పూర్ణచందర్ మాట్లాడుతూ 1984 సంవత్సరంలో రంగశాయిపేటలోని పెద్దలు ఈ ప్రాంతంలో ప్రారంభించిన రావణవధ కార్యక్రమాన్ని 2003వ సంవత్సరం నుంచి మా కార్యవర్గ కమిటీచే రంగశాయిపేటలోని పెద్దలందరి సహకారాలతో, వారి సూచనలతో ఘనంగా రావణవధ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. అందులో భాగంగానే ఈ సంవత్సరం కూడా అక్టోబర్ 12న విజయదశమి సందర్భంగా రావణవధ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకుగాను తగు ప్రణాళికలు రూపొందించుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ పరంగా సహకారం అందించడానికి రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మురళీధర్ రావుని, కార్పొరేషన్ పరంగా నగర మేయర్ గుండు సుధారాణిని, జిల్లా కలెక్టర్, కార్పొరేషన్ కమిషనర్, పోలీస్ కమిషనర్ లతో పాటు ఇతర అధికారులందరినీ కలిసి వినతి పత్రాలు అందజేస్తామని తెలిపారు. ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి దామెరకొండ కరుణాకర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం నిర్వహించే రావణవధ కార్యక్రమంలో 36 ఫీట్ల ఎత్తైన రావణప్రతిమను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఉత్సవాలు ఘనంగా నిర్వహించడానికి విజయవంతం చేయడానికి రంగశాయిపేటలోని పెద్దలందరితో పాటు ప్రతి ఒక్కరూ వారి సూచనలను, సలహాలను అందించాలని కోరారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి దామెరకొండ కరుణాకర్, ఉత్సవ సమితి ప్రతినిధులు ముత్తినేని రామమూర్తి, బీవీ రామకృష్ణ ప్రసాద్, వలపదాసు రాజశేఖర్, కొక్కొండ భాస్కర్, పరికపండ్ల రాజేశ్వర్ రావు, బజ్జూరి వీరేశం, పాకాల మనోహర్, కత్తెరపల్లి వేణు, ఏలుగు అశోక్, గుండు నవీన్ కుమార్, పస్తం భిక్షపతి, కన్నెబోయిన కుమార్, ఆడెపు రఘు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మణ్ బాపూజీ జీవితం రేపటి తరానికి ఆదర్శం



**వరంగల్ వాయిస్, పరకాల :** తొలిదశ తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రదాతల్లో ఒకరైన కొండా లక్ష్మన్ బాపూజీ జీవితం రేపటి తరానికి ఆదర్శమని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. శుక్రవారం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆయన విగ్రహానికి ఘన నివాళి అర్పించారు. తెలంగాణ గర్వించే గొప్పనేత కొండా లక్ష్మణ్ బాపూజీ అని పరకాల ప్రకాశ్ రెడ్డి కొనియాడారు. కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా శుక్రవారం పరకాల పట్టణ కేంద్రంలోని బస్సు డిపో సర్కిల్ వద్ద ఆయన విగ్రహానికి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. సందర్భంగా రకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యమకారుడిగా, ప్రజాస్వామికవాదిగా, పీడిత ప్రజల పక్షపాతిగా, నిబద్ధత కలిగిన గొప్ప రాజకీయ నాయకుడిగా కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం రేపటి తరానికి ఆదర్శనీయమని తెలిపారు. తెలంగాణ జాతీయ సమైక్యతా వజ్రోత్సవాల నేపథ్యంలో, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట కాలంలో ఆయన చేసిన కృషిని, నిస్వార్ధ సేవలను మరువలేనిది అని అన్నారు. ఎమ్మెల్యేగా, డిప్యూటీ స్పీకర్ గా, మంత్రిగా వివిధ హోదాల్లో ప్రజలకు సేవ చేయడంతో పాటు నిరంతరం బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ తపించారని పేర్కొన్నారు. తొలి, మలిదశ తెలంగాణ సాధన పోరాటంలో కొండా లక్ష్మణ్ బాపూజీ కీలక పాత్ర పోషించారని గుర్తు చేసుకున్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి, వర్ధంతులను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నది, నిరంతరం బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ తపించారని పేర్కొన్నారు. నాటి తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొంటూనే, చాకలి ఐలమ్మతో సహా పలువురు ఉద్యమకారులకు న్యాయవాదిగా సేవలందించారు. అణగారిన వర్గాల హక్కుల సాధన కోసం, సహకార రంగాల పటిష్టత కోసం జీవితకాలం కృషి చేశారని, బహుజన నేతగా, నేతన్నలైన పద్మశాలీలను సంఘటితం చేశారు. చేనేత రంగంలో ప్రతిభావంతులైన కళాకారులకు ఆయన పేరుతో ప్రభుత్వం అవార్డులను అందజేస్తున్నదన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ, కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను కొనసాగిస్తుందన్నారు.

## మూడు ఉద్యమాల ముద్దు బిడ్డ బాపూజీ



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ మంత్రి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు ది వీవర్స్ వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా జరిగాయి. హనుమకొండ హంటర్ రోడ్డులోని ది వీవర్స్ వెల్ఫేర్ ట్రస్ట్ భవన్ ప్రాంగణంలోని బాపూజీ విగ్రహానికి ట్రస్ట్ చైర్మన్, వర్ధన్నపేట మాజీ శాసన సభ్యుడు వన్నాల శ్రీరాములు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వన్నాల మాట్లాడుతూ దేశం గర్వించదగిన మహానీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు. దశాబ్దాల పోరాటానికి నిలువెత్తు నిదర్శనం, మూడు ఉద్యమాల ముద్దు బిడ్డ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీకి కేంద్ర ప్రభుత్వం భారత రత్న అవార్డు ప్రకటించాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో తెలంగాణ ఆన్ లైన్ మీడియా వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి వేముల సదానందం నేత, ఉమ్మడి వరంగల్ జిల్లా పద్మశాలి అడ్వకేట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వలుస సుధీర్, సీనియర్ న్యాయవాదులు దాసరి ప్రేమ్ సాగర్, కొండబత్తుల రమేష్ బాబు, మేరుగు సుభాష్, కృష్ణతో పాటు విద్యా సంస్థల అధినేత ప్రొ.జి దామోదర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను కొనసాగిద్దామని ప్రతిజ్ఞ చేశారు.

## కొండా లక్ష్మణ్ జీవితం ఆదర్శనీయం



**వరంగల్ వాయిస్, పరకాల :** ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా పరకాల పట్టణంలోని వారి విగ్రహానికి పూలమాల వేసి పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబద్ధత కలిగిన గొప్ప రాజకీయ నాయకుడైన కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం అందరికీ ఆదర్శమన్నారు. వివిధ హోదాల్లో ప్రజలకు సేవ చేయడంతో పాటు నిరంతరం బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం తపించారని పేర్కొన్నారు.తొలి,మలిదశ తెలంగాణ సాధన పోరాటంలో కొండా లక్ష్మణ్ బాపూజీ పాత్ర ఎంతో కీలకమన్నారు. తెలంగాణ కోసం నాడు తన మంత్రి పదవికి రాజీనామా చేశారని తెలిపారు. పరకాల ప్రజల ఆకాంక్ష మేరకు మేరకు ఉమ్మడి జిల్లాలో ఎక్కడా లేని విధంగా బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోపా నాయకులు, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

## కాటారంలో..



**వరంగల్ వాయిస్, కాటారం :** ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు, నిజాం నిరంకుశ వ్యతిరేక నేత, తెలంగాణ తొలి, మలి దశ పోరాట ధీశాలి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. కాటారం మండల పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాలలో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి ఘనంగా జోహార్లు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా పేదలకు పులిహోర ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాటారం డీఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి, సర్కిల్ ఇన్ స్పెక్టర్ ఈఊరి నాగార్జున రావు, సబ్ ఇన్ స్పెక్టర్ మ్యాక అభినవ్, ఎంపీడీవో అడ్డూరి బాబు, ఎంపీఓ వీరస్వామి, మాజీ ఎంపీపీ సంతకాని సమ్మయ్య, మాజీ ఎంపీటీసీలు జాడి మహేశ్వరి, రవీందర్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం కొమరయ్య, ఆత్మకూరి కుమార్, బీజేపీ రాష్ట్ర నాయకులు చల్లా నారాయణరెడ్డిలతో పాటు కాటారం మండల పద్మశాలి సేవా సంఘం అధ్యక్షుడు దోమల సమ్మయ్య, మాచర్ల రాజేందర్, కొండా వెంకటేశ్వర్లు, గాదె రమేష్, వలుస వెంకటేశ్వర్లు, డాక్టర్ ఎలుబాక సుజాత, దాసరి గట్టయ్య, అందె సత్యనారాయణ, పిల్లమారి రమేష్, యెలుగం సత్యనారాయణ, అమృతం సంతోష్, యెలుగం రాజనారాయణ, దానం మొగిలి, యెలుగం రవి, దేవరపల్లి కుమారస్వామి, పలనాటి బలరాం, దోమల రాజశేఖర్, మాచర్ల రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో..



**వరంగల్ వాయిస్, బాలసముద్రం :** హనుమకొండలోని బాలసముద్రం ప్రజా భవన్ (ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం)లో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశాలతో క్విట్ ఇండియా, ముల్కీ, తెలంగాణ ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించిన స్వాతంత్ర్య సమరయోధుడు, జాతి గర్వించదగ్గ ఉద్యమకారుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే అల్లుడు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు విష్ణు వర్ధన్ రెడ్డి వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యాక్రమంలో జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు బంక సరళ, బ్లాక్ అధ్యక్షుడు బంక సంపత్ యాదవ్, అంబేద్కర్ రాజు మాజీ కార్పొరేటర్ అబూ బకర్, సీనియర్ నాయకులు రాజాలి, ఎర్రం మహీందర్, శ్రీకర్, ప్రభాకర్, మల్లారెడ్డి, సంతోష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## స్వరాష్ట్ర సాధనలో అలుపెరగని నేత కొండా లక్ష్మణ్ బాపూజీ

### ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** స్వాతంత్ర సమరయోధుడు, తొలి, మలిదశ తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో కీలక భూమిక పోషించిన కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను శుక్రవారం మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఎస్పీమాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ స్వాతంత్ర పోరాటం, నిజాం నిరంకుశ వ్యతిరేక ఉద్యమం, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఐదు దశాబ్దాలుగా అలుపెరగని కృషి చేశారని, దేశసేవకు అంకితమైన వ్యక్తి కొండాలక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. కొమరంభీం జిల్లా, వాంకిడి గ్రామంలో 1915 సెప్టెంబర్ 27న జన్మించారు. 1952 ఎన్నికల్లో తొలిసారి ఆసిఫాబాద్ నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన కొండాలక్ష్మణ్ బాపూజీ హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ శాసనసభలకు ప్రాతినిధ్యం వహించారని, శాసన సభ డిప్యూటీ స్పీకర్ గా, ఎక్సైజ్, చేనేత, చిన్నతరహా పరిశ్రమల శాఖ మంత్రిగా ప్రజలకు సేవలు అందించారన్నారు. 1969 తెలంగాణ తొలి దశ, మలి దశ ఉద్యమంలో కీలక భూమిక పోషించారని వారి జీవిత పోరాటం భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ విజయ్ ప్రతాప్, సైబర్ క్రైమ్ డీఎస్పీ శ్రీనివాసరావు, ఆర్ఐలు అనిల్, నాగేశ్వర్ రావు, ఎస్బీ ఇన్‌స్పెక్టర్ చంద్రమౌళి, ఐటీసెల్ ఇన్ స్పెక్టర్ నరేందర్, డీసీఆర్బీ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పోపా ఆధ్వర్యంలో..




**వరంగల్ వాయిస్, వరంగల్ :** కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను సాధిద్దామని పోపా రాష్ట్ర అధ్యక్షుడు శామంతుల శ్రీనివాస్ పిలుపిచ్చారు. శుక్రవారం బాపూజీ జయంతి సందర్భంగా శివనగర్ పోపా కార్యాలయంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శామంతుల శ్రీనివాస్ మాట్లాడుతూ తొలి, మలి ఉద్యమ తెలంగాణ పోరాట యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీఅని, మంత్రి పదవిని తృణప్రాయంగా త్యజించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పోపా జిల్లా అధ్యక్షుడు గుండు కామేశ్వర్, గోషికొండ సుధాకర్, ధర్మపురి రాజగోవిందు, మాటేటీ అశోక్ కుమార్, పెద్దూరి పెద్దన్న, సుధాకర్, శ్రీధర్, రాజు పాల్గొన్నారు.

## వరంగల్ ఓసిటీ జంక్షన్‌లో..



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని కాశిబుగ్గ ఓసిటీ జంక్షన్ లో కొండా లక్ష్మణ్ బాపూజీ సేవాసమితి ఆధ్వర్యంలో ఆకెన వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆకెన వెంకటేశ్వర్లు మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటం, నిజాం నిరంకుశ వ్యతిరేక ఉద్యమం, ప్రత్యేక తెలంగాణ కోసం ఇలా మూడు దశల ఉద్యమాల్లో ప్రముఖ పాత్ర పోషించి దేశసేవకు అంకితమైన వ్యక్తి కొండాలక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. దశాబ్దాల తెలంగాణ కల సాకారమైన వేళ ఆ స్వప్నాన్ని మాత్రం ఆయన చూడలేక పోయారన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కొనతం కృష్ణ, పెరుమాండ్ల లక్ష్మణ్, గంగుల దయాకర్, సుంకనపల్లి శ్రీనివాస్, బైరి మురలీకృష్ణ, గోశికొండ సుధాకర్, మార్గం ఎల్లయ్య, గుత్తికొండ రవి, గాదే ప్రభాకర్, బైరి సారంగపాణి పాల్గొన్నారు.

## బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి బాపూజీ



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** తెలంగాణ స్వాతంత్ర్య సమరయోధుడు , బడుగు, బలహీన వర్గాల స్ఫూర్తిప్రదాత కొండా లక్ష్మణ్ బాపూజీ అని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. శుక్రవారం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతిని పురస్కరించుకొని ఐడీఓసీలోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొండా లక్ష్మణ్ బాపూజి జయంతి వేడుకల్లో ముఖ్య అతిథి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ పాల్గొని కొండా లక్ష్మణ్ బాపూజి చిత్రపటానికి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, తెలంగాణ గర్వించ దగ్గ గొప్ప నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని, తెలంగాణ మహోద్యమంలో విరోచితంగా కృషిచేసిన స్వతంత్ర సమరయోధుడు, తెలంగాణ పోరాట యోధుడు కొండా లక్ష్మణ్ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించుకోవడం అత్యంత గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్, బీసీ సంక్షేమ అధికారి నరసింహ స్వామి, బీసీ సంఘ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని ప్రతిష్ఠించండి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** జిల్లా కలెక్టర్ ఆఫీసులో బీసీ డిప్యూటీ డైరెక్టర్, కలెక్టర్, వరంగల్ పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథులుగా కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనేకమంది బీసీ మేధావులు పద్మశాలి సంఘం బాధ్యులు ఉద్యోగస్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఎంపీ కగియం కావ్య, జిల్లా కలెక్టర్ ప్రావీణ్యలకు తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ప్రతిష్ఠాపనకు హనుమకొండ మెయిన్ రోడ్డులోని అదాలత్, సుబేదారి, నక్కలగుట్ట కూడలిలో ఎక్కడైనా సరే తప్పకుండా స్థలాన్ని కేటాయించి విగ్రహాన్ని ప్రతిష్టించాలని హనుమకొండ జిల్లా వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ చంద మల్లయ్య ఆధ్వర్యంలో పోపా సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రొఫెసర్ ఎన్.రామస్వామి, జనరల్ సెక్రెటరీ పరికిపండ్ల వేణు, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేంద్రప్రసాద్, గజ్జల రవీందర్, బత్తుల రమేష్, రాజమల్లు, వలపదాస్ శ్యాంసుందర్, మహిళా సంఘ సభ్యులు ధనలక్ష్మి, హనుమకొండ జిల్లా సంఘ బాధ్యులందరూ కోరారు. ఈ జయంతి కార్యక్రమాన్ని దిగ్విజయం చేసినందుకు కలెక్టర్ ప్రావీణ్యకు, వరంగల్ జిల్లా ఎంపీ కడియం కావ్యకు,కి అధికారులకు, కుల సంఘ నాయకులకు డాక్టర్ చంద మల్లయ్య, కార్యవర్గం ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## త్యాగధనుడు కొండా లక్ష్మణ్ బాపూజీ



**వరంగల్ వాయిస్, శాయంపేట :** తెలంగాణ తొలి దశ ఉద్యమంలో తన మంత్రి పదవిని సైతం త్యాగం చేసిన త్యాగధనుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి కొనియాడారు. శుక్రవారం బాపూజీ జయంతి సందర్భంగా స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి మాలవేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మారపల్లి రవీందర్, చిందం రవి, దుబాసి కృష్ణమూర్తి, ప్రపంచ రెడ్డి రాజేందర్, భాషని మార్కండేయ, భాషని రవి, కట్టయ్య వీరన్న, చంద్రమౌళి, వల్పదాసు రాము తదితరులు పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు చిరస్మరణీయం

### తాటిపాముల వెంకట్రాములు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** సమాజంలోని అట్టడుగు బడుగు బలహీన వర్గాలకు చేనేత మొదలైన చేతివృత్తుల వారి అభ్యుదయానికి స్వాతంత్రసమరయోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన సేవలు చిరస్మరణీయమని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు, తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు అన్నారు. శుక్రవారం వరంగల్ కొత్తవాడలో 109వ జయంతి సందర్భంగా బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి ప్రసంగిస్తూ బాపూజీ స్వాతంత్ర్య పోరాటంలో క్రియాశీల పాత్ర నిర్వహించారని, హైదరాబాద్ సంస్థానంలో నిరంకుశ పాలకులకు వ్యతిరేకంగా వారు చేసిన పోరాటం ఎనలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో సామల రమేష్ , లింగబత్తిని శంకర్, వావిలాల సారంగపాణి, కళ్యాణపు శేఖర్, కళ్ళెపు రమేష్, ఉడుత జానీ, లింగబత్తిని రామకృష్ణ, షేక్ హఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

## బాపూజీ ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలి

### జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్



**వరంగల్ వాయిస్, ములుగు :** స్వ ప్రయోజనాల కోసం కాకుండా ప్రజల కోసం పోరాటం చేసిన మహా వ్యక్తి, స్వాతంత్ర సమరయోధులు, తెలంగాణ తొలి తుది ఉద్యమకారులు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సంక్షేమ భవనంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ జ్యోతి ప్రజలను చేసి లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఒక చిన్న గ్రామంలో పుట్టిన ఆయన ప్రాథమిక విద్యను అదే గ్రామంలో కొనసాగించి ఉన్నత చదువుల కోసం హైదరాబాద్ చేరారని, ఆ సమయంలోనే స్వాతంత్రం కోసం నిరంకుశ నిజాం వ్యతిరేక ఉద్యమంలో పాల్గొన్నారని వివరించారు. బ్రిటిష్ కాలంలో ఎన్ని శిక్షలు వేసినా భయపడకుండా పోరాటంలో ముందుకు సాగారని, విద్యార్థి దశలోనే అనేక కష్టాలు వచ్చినప్పటికీ పోరాట ప్రతిభను తగ్గించలేదన్నారు. తెలంగాణ ఏర్పాటు కోసం మంత్రి పదవిని త్యాగం చేసిన గొప్ప నాయకుడని కొనియాడారు. బీసీ కులాల వర్గీకరణ జరిగిన పక్షంలో బీసీ కులాల అందరూ ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. గొప్ప నాయకులను ఆదర్శంగా తీసుకొని వారిని స్మరించుకుంటూ వారి ఆశయాలతో ముందుకు కొనసాగాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి సీహెచ్.రవీందర్ రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తుల రవి, పద్మశాలి కుల సంఘం నాయకులు డీపీ జనార్ధన్, గుర్రపు శ్రీధర్, చిందం రాజమల్లు, కందగట్ల సారయ్య, బీసీ కులాల సంఘ నాయకుడు ముంజాల భిక్షపతి గౌడ్ పాల్గొన్నారు.

## బహుజన సూర్యుడు కొండా లక్ష్మణ్ బాపూజీ



### పాస్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ సంగని మల్లేశ్వర్

**వరంగల్ వాయిస్, కేయూ క్యాంపస్ :** పూలే ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో కాకతీయ విశ్వవిద్యాలయంలోని జర్నలిజం విభాగంలో కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పూలే ఆశయ సాధన సమితి (పాస్ ) రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ సంగని మల్లేశ్వర్ పాల్గొన్నారు. ముందుగా కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసినటువంటి సమావేశంలో పూలే ఆశయ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ సంగని మల్లేశ్వర్ మాట్లాడుతూ దేశమంతటా స్వాతంత్రం వచ్చి ఆనందోత్సవాలు జరుపుకుంటే తెలంగాణ ప్రాంతం మాత్రం నిజాం పాలనలో ప్రజలంతా ఇబ్బందిపడ్డారు. నిరంకుశ నిజాం వ్యతిరేక తెలంగాణ ఉద్యమ నాయకుల్లో కొండా లక్ష్మణ్ బాపూజీ ఒకరన్నారు. రాష్ట్ర చేనేత సహకార రంగానికి ఎంతగానో కృషి చేసిన బహుజన సూర్యుడు బాపూజీ అని కొనియాడారు. గెలుపు గుర్రాల పేరుతో అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో బీసీలకు సముచిత న్యాయం జరగడం లేదని అవకాశవాద వైఖరిని దుయ్యబట్టారు. బీసీలంతా ఐక్యతగా ఉంటే రాబోయే రోజుల్లో బీసీ రాజ్యాధికారం వస్తుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాస్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ నల్లాని శ్రీనివాస్, పాస్ రాష్ట్ర నాయకులు మెరుగు బాబు యాదవ్, పాస్ నాయకులు డాక్టర్ శ్రీకాంత్ యాదవ్, పెరుమండ్ల వెంకటేశ్వర్లు గౌడ్, మోటె చిరంజీవి, గీస గోని కిరణ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జానపద గిరిజన విజ్ఞాన పీఠంలో..



**వరంగల్ వాయిస్, వరంగల్ :** మాజీ మంత్రి, తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించిన కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం వరంగల్ హంటర్ రోడ్డులోని తెలుగు విశ్వవిద్యాలయం జానపద గిరిజన విజ్ఞాన పీఠంలో పీఠాధిపతి ప్రొఫెసర్ భూక్య బాబురావు అధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పీఠం అసిస్టెంట్ ప్రొఫెసర్లు డా.శ్రీమంతుల దామోదర్, డా.చూరేపల్లి రవికుమార్, డా.బాసని సురేష్, అబ్బు గోపాల్ రెడ్డి, సిబ్బంది గంపా సతీష్, పరావస్తు విజయలక్ష్మి, సునంద, అంజనేయులు పాల్గొన్నారు.

## ఉద్యమాల ఊపిరి కొండా లక్ష్మణ్ బాపూజీ



**వరంగల్ వాయిస్, సంగెం :** అణగారిన వర్గాల హక్కుల సాధన కోసం సహకార రంగాల పటిష్టత కోసం జీవితకాలం బాపూజీ కృషి చేశారని, బహుజన నేతగా, నేతన్నలైన పద్మశాలీలను సంఘటితం చేసిన గొప్ప వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అని సంగెం మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు కందగట్ల నరహరి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో బాపూజీ 109వ జయంతి వేడుకలు అంగరంగా వైభవంగా నిర్వహించారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కందగట్ల కళావతి, మాజీ ఎంపీటీసీ మల్లయ్య, కోడూరి సదయ్య, ఆగపాటి రాజు, అప్పల కవిత, శరత్, పద్మశాలి కమిటీ ఇప్పకాయల రమేష్, విజయ్, మనోహర్, కందగట్ల వెంకటేశ్వర్లు, సంపత్, బిట్ల రామకృష్ణ, వేణు, తిరుపతి, చిందం విరస్వామి, పేరాల లక్ష్మీనర్సు, కొంతం వేణు, బూర ప్రకాష్, బాల్నే శేఖరయ్య, మడత సుధాకర్, శ్రీరాముల యాకయ్య, పులిపాటి లింగమూర్తి, మధు, అందె కృష్ణ మూర్తి, కటకం భిక్షపతి, సామల శేఖర్, ఇప్పకాయల రాజ నరేందర్ పాల్గొన్నారు.

## బాపూజీ అందరివాడు



**వరంగల్ వాయిస్, పాలకుర్తి :** నియోజకవర్గ కేంద్రంలో గల రాజీవ్ చౌరస్తాలో గల కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ స్థలి వద్ద శుక్రవారం జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ప్రతిష్ఠాపన కమిటీ అధ్యక్షుడు డా.మేడారపు సుధాకర్ సభ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా వేటా(ఉమెన్ ఎంపవర్ మెంట్ అమెరికా తెలుగు సంఘం) వ్యవస్థాపకులు, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి హాజరై పుష్పాంజలి ఘటించి మాట్లాడారు. ఈ సందర్భంలో పద్మశాలీ సంఘాల ప్రతినిధుల డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. పాలకుర్తి పద్మశాలి సంఘం అధ్యక్షులు మాచర్ల సారయ్య, శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ప్రతిష్టాపన కమిటీ అధ్యక్షులు డా. మేడారపు సుధాకర్,మండల పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి పెనుగొండ రమేష్పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు చిలుకమారి వెంకటేశ్వర్లు, విగ్రహ ప్రతిష్టాపన కమిటీ గౌరవ అధ్యక్షులు పెనుగొండ వెంకటేశ్వర్లు, ముఖ్య సలహాదారులు కాటబత్తిని రమేష్, ప్రధాన కార్యదర్శి చిలుకమారి సోమేశ్వర్, జిల్లా పోపా సహాయ కార్యదర్శి చిదురాల ఎల్లయ్య, కోశాధికారి కూరపాటి సుదర్శన్, కాటబత్తిని సోమేశ్వర్, ప్రముఖ రచయితలు, సామాజిక విశ్లేషకులు డా.రాపోలు సత్యనారాయణ, డా. మార్గం లక్ష్మీ నారాయణ,పోగు శ్రీనివాస్, మాచర్ల పుల్లయ్య, చిదురాల ధనుంజయ్, శ్రీరామ్ సుధాకర్, భారత శ్రీనివాస్, చిరంజీవి,చిలుకమారి నాగేశ్వర్,కృపాకర్, భైరు భార్గవ్, కామారపు సునీల్, చిలుకమారి ఉప్పలయ్య,ఈగ శ్రీనివాస్, చిలుకమారి శ్రీధర్, విజయ్, వాసుదేవ్, కూరపాటి శ్రీకాంత్, మార్గం సతీష్, ఎనగందుల శ్రీనివాస్, వల్లాల శంకరయ్య, గౌరయ్య, కొంగ సోమేశ్వర్, మార్గం సాయి సందీప్ తేజ పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములను కాపాడి పేదలకు పంచాలి

## సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి

## న్యూ శాయంపేట భూముల పరిశీలన



**వరంగల్ వాయిస్, న్యూ శాయంపేట :** బడా బాబుల, కబ్జాకోరుల మధ్య అన్యాక్రాంతమైన, ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములను పేద ప్రజలకు పంచాలని, అదేవిధంగా కబ్జా కోరులపై, వారికి సహకరించిన సంబధిత అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం హంటర్ రోడ్డు, న్యూ శాయంపేట సైన్స్ సెంటర్ ప్రాంతంలో గల సర్వే నెంబర్ 964, 966 భూములను సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు జిల్లా నాయకులతో కలసి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ హనుమకొండలోని హంటర్ రోడ్ సైన్స్ సెంటర్ ప్రాంతంలోని సర్వే నెంబర్ 964, 966లో ఉన్న 49 ఎకరాల ప్రభుత్వ భూమిలో 10 ఎకరాలకు పైగా కబ్జాకోరులు అన్యాక్రాంతం చేశారని, బడా నేతల కనుసన్నల్లోనే ఈ భూమి కబ్జాకు గురై నిర్మాణాలు చేపట్టడం జరిగిందని, ఇంత జరుగుతున్న సంబంధిత రెవెన్యూ, మున్సిపాలిటీ శాఖ అధికారులు ఏంచేస్తున్నారని వారు ప్రశ్నిస్తూ సంబంధిత శాఖ అధికారుల ప్రోద్భలంతోనే ఈ భూ కబ్జాలు జరిపి నిర్మాణాలు జరిగాయని మండిపడ్డారు. అన్యాక్రాంతమైన భూమిలో నిర్మాణాలు చేసినటువంటి భూమితో పాటు మిగులు ఖాళీగా ఉన్న సుమారుగా 49 ఎకరాల భూమిని ప్రభుత్వం నిరుపేదలకు పంచాలని, అదేవిధంగా కబ్జా కోరులకు సహకరించిన రెవెన్యూ, మున్సిపాలిటీ, ప్రజాప్రతినిధులు ఎంతటి వారైనా వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకొని క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్నిహెచ్చరించారు. ఈ పరిశీలన సందర్భన కార్యక్రమంలో సీపీఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, జిల్లా సహయ కార్యదర్శి తోట భిక్షపతి, రాష్ట్ర సమితి సభ్యులు నద్దునూరి అశోక్ స్టాలిన్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు వేల్పుల సారంగపాణి, కొట్టేపాక రవి,కర్రే లక్ష్మణ్, బత్తిని సమాధానం గౌడ్, సుదర్శన్, గుంటి రాజేందర్, అనుకారి అశోక్, రుద్రంగి శ్రీనివాస్, విజయ్ కుమార్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన సదస్సు




**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** నేరాలు, అఘాయిత్యాలు పెరుగుతున్న నేటి కాలంలో నేరాల అదుపులో విద్యార్థులు కీలకపాత్ర పోషించాలని, జాగ్రత్తతో మెలగడం వల్ల నేరాలను అదుపు చేయవచ్చని వరంగల్ షీ టీమ్ హెడ్ కానిస్టేబుల్ బి. సూర్యనారాయణ అన్నారు. బాలాజీ అష్మాక హై స్కూల్ కాశిబుగ్గలో శుక్రవారం దాదాపు 100 మంది విద్యార్థులకు సైబర్ నేరాలు, మహిళలపై అత్యాచారాలు, విద్యార్థులపై జరుగుతున్న అఘాయిత్యాల పట్ల అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు ఈవ్ టీజింగ్, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, టీ-సేఫ్ అప్ పై అవగాహన పెంచుకోవాలన్నారు. ముఖ్యంగా అమ్మాయిలు ఫేస్ బుక్, ఇన్ స్ట్రాగ్రామ్ లాంటి సోషల్ మీడియాలో వ్యక్తిగత ఫొటోలు, వివరాలు పంచుకోవడంలో జాగ్రత్త వహించాలని, సైబర్ నేరాలపై, టి-సేఫ్ అప్ పై అవగాహన కలిగి ఉండాలన్నారు. సైబర్ నేరాలు జరిగితే టోల్ ఫ్రీ1930కి ఫిర్యాదు చేయాలి. షీ టీమ్ మొబైల్ నంబర్స్ సీపీ వాట్సాప్ నంబర్ 8712685257, సీఐ వాట్సాప్ నెంబర్ 8712685142, ఎస్ఐ వాట్సాప్ నెంబర్ 8712685270కి ఫిర్యాదు చేసిన వివరాలను గోప్యంగా ఉంచి నేరస్థులకు కౌన్సిలింగ్ ఇచ్చి చర్య తీసుకుంటామన్నారు. బాలాజీ అష్మాక హై స్కూల్(బిట్స్) ప్రిన్సిపాల్ సంతోష్, టీచర్ సతీష్, వాణి, పీఈటీ అశోక్, బ్రహ్మ, షీ టీమ్ నుంచి కానిస్టేబుల్ కె.వంశీకృష్ణ, ఉమెన్ కానిస్టేబుల్ పూర్ణ తదితరులు హాజరయ్యారు.

# ఉల్లి, వెల్లుల్లి ధరలను నియంత్రించండి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఉల్లిగడ్డ, అల్లం, వెల్లుల్లి సహా నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం హనుమకొండ కాళోజీ సెంటర్ లో పెరిగిన ధరలను నియంత్రించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో నిరసన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉల్లిగడ్డ, అల్లం, వెల్లుల్లి తదితర నిత్యావసర వస్తువులను ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. అనంతరం మీడియాను ఉద్దేశించి రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే నిత్యావసరాల ధరలను తగ్గిస్తామని చెప్పిన నరేంద్ర మోడీ మూడోసారి అధికారంలోకి వచ్చినా ధరలను నియంత్రించలేదన్నారు. దేశంలో ఉల్లి, వెల్లుల్లి కొరత లేకున్నా దళారులు కృత్రిమ కొరత సృష్టించి ధరలు భారీగా పెరగడానికి కారణమవుతున్నారని, అలాంటి దళారులు, బ్లాక్ మార్కెట్ దారులపై చర్యలు తీసుకోకుండా వారికి కొమ్ముగాస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా ఉల్లి, అల్లం, వెల్లుల్లి ధరలను ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని, లేకుంటే ప్రజల నుంచి తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, జిల్లా సహాయ కార్యదర్శులు తోట భిక్షపతి, మద్దెల ఎల్లేష్, రాష్ట్ర సమితి సభ్యులు ఎన్.అశోక్ స్టాలిన్, మంద సదాలక్ష్మి, జిల్లా నాయకులు మునిగాల భిక్షపతి, బాషబోయిన సంతోష్, కర్రె లక్ష్మణ్, వేల్పుల సారంగపాణి, కొట్టెపాక రవి, బత్తిని సదానందం, మాలోతు శంకర్ నాయక్, నిమ్మల మనోహర్, రాసమల్ల దీనా, అనుకారి అశోక్ పాల్గొన్నారు.

# సపోర్టింగ్ స్టాఫ్‌కు వేతనాలు పెంచాలి



**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లో పనిచేస్తున్న సపోర్టింగ్ స్టాఫ్ కు వేతనాలు పెంచాలని జాతీయ ఆరోగ్య మిషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లలో ముగ్గురిగా సపోర్టింగ్ స్టాఫ్ లు ఉన్నారు. ఒకరు ఎంఎన్ఓ, ఒకరు వాచ్ మెన్, మరోకరు స్వీపర్ లుగా పనిచేస్తున్నారు. సపోర్టింగ్ స్టాఫ్ నుంచి పేరును వేరు చేయాలని, కొందరు ఎస్సెస్సీ విద్యార్హత పొందిన వారు చాలా మంది ఉన్నారు. కాబట్టి, వారి హోదాను మెడికల్ అసిస్టెంట్ (లేదా) ఎంఎన్ఓగా ముగ్గురిలో ఒకరిని పేరు మార్చాలి, రాష్ట్ర వ్యాప్తంగా 824 మంది ఉన్నారని, ప్రస్తుతం వారి జీతం నెలకు రూ. 10000/- మాత్రమే ఉందన్నారు. పెరిగిన ఖర్చులతో, చాలీచాలని జీతాలతో జీవితాలు నెట్టుకురాలేక వారంతా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో సపోర్టింగ్ స్టాఫ్ కు రూ.15600, ఎంఎన్ఓకు బేసిక్ వేతనం రూ.19500 జీతం ఇవ్వాలని రామ రాజేష్ ఖన్నా కాంగ్రెస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# విహారయాత్రకు తరలిన విద్యార్థులు




**వరంగల్ వాయిస్, ములుగు :** తెలంగాణ ప్రభుత్వం పర్యటశాఖ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యాటక దినోత్సవం సెప్టెంబర్ 27 సందర్భంగా జిల్లాలోని వివిధ పాఠశాల విద్యార్థులను విజ్ఞాన విహారయాత్రకు పర్యాటకశాఖ తరఫున తీసుకెళ్లడం జరిగింది. శుక్రవారం ఉదయం జిల్లా కేంద్రంలో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ మహేందర్ జి జెండా ఊపి విహారయాత్రను ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ ఆదేశాల మేరకు పర్యాటక శాఖ అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్ డాక్టర్ క్రిస్మస్ సూర్య కిరణ్ పర్యవేక్షణలో జవహర్ నగర్ లోని కేజీబీవీ, మదనపల్లిలోని కేజీబీవీ విద్యార్థులను వరంగల్ కోట, వేయి స్తంభాల గుడి, భద్రకాళి దేవాలయం, రామప్ప దేవాలయం, రామప్ప సరస్సులను చూపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్ కుసుమ సూర్య కిరణ్, టూరిజం గైడ్స్ గోరంట్ల విజయకుమార్, వెంకటేష్, సేవా టూరిజం సభ్యులు శ్రీకాంత్, మహేష్ పర్యాటక అభివృద్ధి సంస్థ హరిత హోటల్ లక్నవరం రామప్ప సిబ్బంది శివ, రాము, ప్రవీణ్, శ్రావణ్, హటియా తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ నూతన ఎంఈఓ అశోక్

## శుభాకాంక్షలు తెలిపిన వడుప్సా వరంగల్ జోన్ కమిటీ



**వరంగల్ వాయిస్, వరంగల్ :** వడుప్సా వరంగల్ జోన్ అధ్యక్షుడు కూచన క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో వరంగల్ మండల ఎంఈఓగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన గంప అశోక్ కుమార్ ను, ఖిలా వరంగల్ మండల నూతన ఎంఈఓగా బాధ్యతలు స్వీకరించిన వి .ప్రసాద్ లను శుక్రవారం కమిటీ సభ్యులంతా మర్యాదపూర్వకంగా కలిసి బోకె ఇచ్చి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వడుప్స (ట్రస్మా) జిల్లా కోశాధికారి శ్రీ ఠాగూర్ జ్ఞానేశ్వర్ సింగ్, ట్రస్మా జిల్లా సలహాదారులు పొన్నోజు చక్రపాణి, వడుప్స వరంగల్ జోన్ కార్యదర్శి వేల్పుగొండ శ్రీనివాస్, కోశాధికారి కూరపాటి మోహన్, జోన్ సలహాదారులు కొడిమెల రవి, వడుప్సా వరంగల్ జోన్ ప్రతినిధులు నందాల చందర్ బాబు, నర్సింహా మూర్తి, పిట్టల సురేష్, కూచన విశ్వేశ్వర్, కనుకుంట్ల.వేణుగోపాల్, అనిల్ తదితర కరెస్పాండెంట్స్ పాల్గొన్నారు.

# అర్హులైన జర్నలిస్టులకు ఇండ్లను కేటాయించాలి



**వరంగల్ వాయిస్, తొర్రూర్ :** అర్హులైన జర్నలిస్టులకు ఇండ్లను కేటాయించాలని తొర్రూరు జర్నలిస్టులు డిమాండ్ చేస్తున్నారు. పట్టణ కేంద్రంలోని స్థానిక విశ్రాంతి భవనంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మీడియా ప్రతినిధులు సంయుక్తంగా మాట్లాడారు. పట్టణంలోని అన్నారం మార్గానికి వెళ్లే దారిలో సర్వేనెంబర్ 117లో గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుపేదలైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజల కోసం నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లను సబ్బండ వర్గాలకు కేటాయించకుండా అనర్హులైన జర్నలిస్టులకు కేటాయించారని మండిపడ్డారు. అదేవిధంగా గతంలో మాజీ ఎమ్మెల్యే దుగ్యాల శ్రీనివాసరావు హయాంలో 12 మంది జర్నలిస్టులకు స్థానిక ఆర్డీఓ కార్యాలయం పక్కన ఇళ్లస్థలాలను ఇవ్వడం జరిగింది. ఆ 12 మంది ఆ స్థలంలో ఇండ్ల నిర్మించుకొని వృధాగా వదిలి వేయడంతో కంప, ఇతర చెట్లతో నిండి నిరుపయోగంగా ఉన్నాయి. 117 సర్వేలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో గతంలో లబ్ధి పొందిన జర్నలిస్టులకే మళ్లీ డబల్ బెడ్ రూమ్‌లను కేటాయించారు. ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా, వారు సానుకూలంగా స్పందించి అనర్హులైన జర్నలిస్టులను తొలగించాలని స్థానిక రెవెన్యూ శాఖ అధికారులను ఆదేశించారు. అయినప్పటికీ స్థానిక రెవెన్యూ శాఖ అధికారులు అనర్హులైన జర్నలిస్టులను గుర్తించకుండా, ఎమ్మెల్యే మాటలను స్పందించకుండా కాలయాపన చేయడం ఎంతవరకు సమంజసమాన్నారు. ఇప్పటికైనా సంబంధిత రెవెన్యూ శాఖ అధికారులు వెంటనే స్పందించి అనర్హులైన జర్నలిస్టులను గుర్తించి తొలగించాలని డిమాండ్ చేశారు. నిజమైన స్థానిక ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అర్హులైన పేద జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూములు కేటాయించాలని స్థానిక ఎమ్మెల్యేకు, అధికారులకు విజ్ఞప్తి చేశారు. మహమ్మద్ అమీర్, దారావత్ రాజేందర్, పోల్ రాజు, పెండోట కిషన్ తదితరులు పాల్గొన్నారు

# రేపు నూతన ప్రజాప్రతినిధులకు సన్మానం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** హనుమకొండ టీచర్స్ కాలనీ ఫేస్-1 ప్రాంతంలోని ఎస్బీహెచ్ కాలనీలోని కేఎస్ఆర్ ఫంక్షన్ హాల్ లో శనివారం మధ్యాహ్నం 12గంటలకు నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులకు తమ సంఘం ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలంగాణ రాష్ట్ర వడ్డెర సంఘం వ్యవస్థాపకులు పల్లపు సమ్మయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వరంగల్ ఎంపీ కడియం కావ్య, పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుతో పాటు ఎంవీసీ కార్పొరేషన్ చైర్మన్ జార్పటి జయపాల్ లను వడ్డెర సంఘం ఆధ్వర్యంలో సన్మానిస్తున్నట్లు తెలిపారు. వడ్డెర సామాజిక వర్గానికి చెందిన వారంతా హాజరై సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

వరంగల్ వాయిస్ Evening Daily
GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet
శుక్రవారం, సెప్టెంబర్ 27, 2024

BJ Media Works
PHOTOGRAPHY,EVENTS,EDITINGS,WEDDINGS,PARTIES...
Flat.No.210,Vishwasree Residency,Near CKM Clg,

గడ్డం కేశవమూర్తి



- సందేశాత్మక షార్ట్‌ఫిలింలతో అబ్బుర పరుస్తున్న వైనం
- సామాజిక సేవపై మక్కువ
- ఎందరికో ఉపాధినిస్తున్న జయంత్
- తల్లిదండ్రుల ప్రోత్సాహంతో రాణిస్తున్న యువకుడు

ఒక మాట వేల మందిని ప్రశ్నిస్తుంది..కాని ఒక చిత్రం కోట్లాది మంది ఆలోచనను మారుస్తుంది. ప్రతీ ఒక్కరిలోనూ స్పందన కలిగిస్తుంది. వెయ్యి మాటల్లో చెప్పలేనిది ఒక చిత్రంలో చెప్పవచ్చు.. మనసును హత్తుకునే.. ఆలోచనల్లో పడేసే దృశ్యాలను మళ్లీ మళ్లీ చూడాలనే తపనతో తనదైన శైలిలో ఫొటోలు తీస్తూ ఓ 21 ఏళ్ల కుర్రాడు ఔరా అనిపిస్తున్నాడు. రకరకాల హావభావాలను తన కెమెరాలో బంధించి అందరిని మంత్రముగ్ధులను చేస్తున్నాడు. ఆయనే వరంగల్ లోని కాశిబుగ్గ ప్రాంతానికి చెందిన **బిజ్జ జయంత్** అలియాస్ బీజే.

# శభాష్.. బీజే

వరంగల్ లోని కాశిబుగ్గ ప్రాంతానికి చెందిన బిజ్జ జయంత్ అతి చిన్న వయస్సులోనే అందరికీ నచ్చేలా ఫొటోలు తీస్తూ మన్ననలు పొందుతున్నాడు. తాను అనుకున్నది సాధించడమే కాకుండా పలువురికి ఉపాధి కల్పిస్తూ శభాష్ అనిపించుకుంటున్నాడు. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఫొటోగ్రఫీ, వీడియో ఎడిటింగ్, సమాజానికి ఉపయోగపడే షార్ట్‌ఫిలింలు తీస్తున్నాడు. సామాజిక సేవపై మక్కువతో ఆనేక ప్రజాహిత కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.

## ఉచితంగా శిక్షణ..

సరిగ్గా పాతికేళ్లు లేవు.. అయినా ఎందరికో ఉచిత శిక్షణ ఇస్తూ సందేశాత్మకంగా చిత్రాలు తీస్తూ.. వీడియోలు చేస్తూ అందరి మెప్పు పొందుతున్నాడు జయంత్. నేటి రోజుల్లో ప్రతీ వంద మందిలో ఐదుగురు ఫొటోగ్రఫీపై దృష్టి పెడుతున్నారు.. ఒక ఆలోచనతో చిత్రాన్ని బంధించాలంటే తన మనసులో ఒక రూపాన్ని ఎంచుకోవాలి.. అంతే అందంగా ఆ చిత్రాన్ని కంటి ముందు ఉండేలా తీసి చూపించాలి. అదే ఫొటోగ్రఫీ. అలాంటి ఔత్సాహికులకు తన ఫొటోగ్రఫీ ఇనిస్టిట్యూట్ ద్వారా ట్రెయినింగ్ ఇస్తూ ఎందరికో ఉపాధినిచ్చాడు బిజ్జ జయంత్.

## డిఫరెంట్‌గా ఫ్రీ వెడ్డింగ్ షూట్..

ఫ్రీ వెడ్డింగ్ షూట్.. పెళ్లి ఫొటోలు, వీడియోలు తీయడంలో జయంత్ దిట్ట. ప్రకృతి అందాలను మైమరపింపజేస్తూ .. లొకేషన్లకు తగ్గట్టుగా ఫ్రేం టూ ఫ్రేం వీడియోలు తీస్తూ సినిమాఫొటోగ్రఫీని తలపించేలా అతడి వీడియోలు అందరిని అబ్బురపరుస్తున్నాయి. ఇప్పటికే సుమారు 800 పెళ్ళిళ్లు.. ఫ్రీ వెడ్డింగ్ షూట్‌లు తీశాడంటే అందులో అతిశయోక్తి లేదు. వీడియో ఎడిటింగ్‌లో తనదైన శైలిలో ప్రతిభ చాటుతూ ముందుకు దూసుకుపోతున్నాడు జయంత్.













## సందేశాత్మక షార్ట్‌ఫిలింలు..

వృద్ధాప్యంలో తల్లిదండ్రులను చూడని పిల్లల కోసం, ప్రేమ చాటున వంచన, ప్రకృతిని ఎలా కాపాడుకోవాలి అనే అనేక సందేశాత్మక అంశాలపై జయంత్ వీలున్నప్పుడు షార్ట్ ఫిలీంలు తీస్తున్నాడు. బీజే మీడియా ద్వారా ఈ షార్ట్ ఫిలీంలను యూట్యూబ్‌లో అప్‌లోడ్ చేస్తుంటాడు. కొంత ఖర్చుతో కూడుకున్న పని అయినప్పటికీ సమాజానికి ఏదో చేయాలనే తపన అతడికి ఉండడం గమనార్హం.

## ఫొటోగ్రఫీలో రాణిస్తున్న 21 ఏళ్ల కుర్రాడు

### సామాజిక సేవ..

అతి చిన్న వయస్సులోనే బీజే మీడియా ద్వారా కరోనా కాలంలో ఎందరికో ఆర్థికసాయం.. నిత్యావసరాల పంపిణీ చేసిన గొప్ప మనసు ఉన్న కుర్రోడు జయంత్.. కరోనా వచ్చిన కుటుంబాలకు ఇంటింటికి వెళ్లి తినుబండారాలు, నిత్యావసర వస్తువులు అందజేసి తన మానవత్వాన్ని చాటుకున్నాడు. అంతేగాకుండా తను సంపాదించే సంపాదనలో ఐదు శాతం సేవకు కేటాయించాలనే ఉద్దేశం తనకు ఉండడం అతడి గొప్పతనంగా భావించవచ్చు.

### తల్లిదండ్రుల పోత్సాహం గొప్పది..

**— బిజ్జ జశ్వంత్, బీజే మీడియా అధినేత..**

నేను ఇంటర్ చదివాను.. చదువుపై పెద్దగా ఆసక్తి లేకపోవడం.. చిన్నప్పటి నుంచే కళలపై .. పెయింటింగ్‌పై , ఫొటోగ్రఫీపై ఆసక్తి ఉండేది.. నేరుగా మా తల్లిదండ్రులకు చెప్పాను.. 16 ఏళ్ల నుంచే ఫొటోగ్రఫీపై మక్కువతో ఈ రంగాన్ని ఎంచుకున్నాను.. అందుకు మా తల్లిదండ్రులు నన్ను ఎంతగానో ప్రోత్సహించారు.. నేను ఉపాధి పొందుతూ పలువురికి ఉపాధి ఇవ్వడమే నా లక్ష్యం. ముఖ్యంగా మా నాన్న ప్రోత్సాహం ఎన్నటికీ మరువను.



# మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ

- ఆయన సేవలు చిరస్మరణీయం
- తెలంగాణ ఉద్యమంలోనూ తనదైన ముద్ర
- బీసీల ఐక్యతకు పోరాటం చేసిన మహనీయుడు
- వరంగల్ ఎంపీ కడియం కావ్య
- ఘనంగా బాపూజీ జయంతి వేడుకలు
- హాజరైన కలెక్టర్ ప్రావీణ్య



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** స్వాతంత్ర సమరయోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ గొప్ప మహనీయుడని, ఆయన సేవలు చిరస్మరణీయమని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతిని పురస్కరించుకొని హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అధికారిక కార్యక్రమానికి కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సహకార సంఘాల బలోపేతానికి లక్ష్మణ్ బాపూజీ చేసిన కృషి ఎనలేనిదన్నారు. అదే విధంగా పద్మశాలిల అభివృద్ధికి పాటుపడతానన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి రాంరెడ్డి, అఖిలభారత పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వడ్నాల నరేందర్, రాష్ట్ర కార్యదర్శి తౌటమ్ రవీందర్, జిల్లా అధ్యక్షులు బచ్చు ఆనందం, ప్రధాన కార్యదర్శి కేదాసి వెంకటేశ్వర్లు, బీసీ సంఘాల జిల్లా కన్వీనర్ గడ్డం భాస్కర్, ఉపాధ్యక్షులు నల్ల సత్యనారాయణ, వెంగళ వేణుగోపాల్, రమేష్, ప్రచార కార్యదర్శి పులికంటి రాజేందర్, కమలాపూర్ మండల అధ్యక్షులు బొప్ప శివశంకర్, జిల్లా యువజన సంఘం అధ్యక్షులు పోరండ్ల కృష్ణ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి కందికట్ల ప్రశాంత్, దాసి శంకరయ్య, ఆడెపు శ్రీకాంత్, గోలి రవి, పద్మశాలి కులస్తులు, చేనేత కార్మికులు పాల్గొన్నారు.

### వరంగల్ లో..

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర పోరాటంతోపాటు సాయుధ రైతాంగ పోరాటం, సహకార ఉద్యమంలో కొండా లక్ష్మణ్ బాపూజీ పాత్ర అద్వితీయమైనదని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ప్రకటించారు. క్విట్ ఇండియా ఉద్యమ కాలంలో బ్రిటిష్ రెసిడెన్సీపై జెండా ఎగరవేసిన ఘనత ఆయనదన్నారు. దేశంలోనే ప్రప్రదంగా సహకార సంఘాలు పురుడుపోసుకోవడానికి కొండా లక్ష్మణ్ బాపూజీనే కారణమన్నారు. ఈ సందర్భంగా 20వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్ మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ సేవలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ప్రభుత్వం ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీకి సీఎం రేవంత్ రెడ్డి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టడం మన దేశానికి గర్వకారణమన్నారు. దీంతో పద్మశాలి ముద్దుబిడ్డ ఖ్యాతిని దేశవ్యాప్తంగా తెలియజెప్పడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు భోగి సురేష్ సువర్ణ, పల్లం రవి పద్మ, బైరబోయిన ఉమా దామోదర్, పద్మశాలి సంఘం జిల్లా నాయకులు గుండు ప్రభాకర్, ఆడేపు రవీందర్, గోరంట్ల రాజు, బచ్చు ఆనందం, తౌటం రవీందర్, చిప్ప వెంకటేశ్వర్లు, కుసుమ సతీష్, శామంతుల శ్రీనివాస్, మచ్చబత్తుల కుమారస్వామి, ఈగ మల్లేశం, బేతి అశోక్, ఎలగం సత్యనారాయణ, మార్గం ఎల్లయ్య, వెల్దంది లక్ష్మణ్, తోట బాలరాజు, శివ చేనేత కార్మిక సంఘం నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

## బాపూజీని ఆదర్శంగా తీసుకోవాలి



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** అటవీ, పర్యావరణ శాఖల రాష్ట్ర మంత్రి కొండా సురేఖ–మురళీధర్ రావు ఆదేశానుసారం కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వరంగల్ తూర్పు నియోజకవర్గం పరిధిలోని గోపాల స్వామి గుడి బస్ స్టాప్ సమీపంలోని లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ లీడర్ గోపాల నవీన్ రాజ్, వరంగల్ తూర్పు సీనియర్ నాయకులు నల్గొండ రమేష్, అయూబ్, వరంగల్ జిల్లా సోషల్ మీడియా కో ఆర్డినేటర్ సోమ లక్ష్మి, స్థానిక కార్పొరేటర్, ఇతర డివిజన్ కార్పొరేటర్లు, మహిళా నాయకులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్ని నివాళులర్పించారు.

### మాస్టర్ జి డిగ్రీ కళాశాలలో..



హనుమకొండ హంటర్ రోడ్డులోని మాస్టర్ జి డిగ్రీ కళాశాలలో శుక్రవారం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ జయంతిని పురస్కరించుకొని హనుమకొండ జిల్లా బీసీ ఇంటలెక్చువల్ ఫోరమ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన సుందర్ రాజ్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలో కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన కృషిని గుర్తించిన ప్రభుత్వం ఆయన జయంతిని అధికారికంగా నిర్వహిస్తుందన్నారు. కేయూ రిటైర్డ్ ప్రొఫెసర్ గడ్డం భాస్కర్ మాట్లాడుతూ తెలంగాణాలో వెట్టి చాకిరి, బానిసత్వం, అక్షరాస్యత లేని రోజుల్లోనే ప్రజలను ఐక్యం చేసి ఉద్యమానికి మార్గదర్శకుడైయ్యాడని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో చైతన్య డీమ్డ్ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ జి.దామోదర్, రిటైర్డ్ డీఈఓ చంద్రమోహన్, సీహెచ్.సూర్యనారాయణ, అరవింద శర్మ, ఎంఎం మూర్తి, కోమటి లక్ష్మీనారాయణ, బండ వివేకానంద తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి సహకరించాలి

## ఎమ్మెల్యే కడియం శ్రీహరి

## కలెక్టర్ తో కలిసి అధికారులతో సమీక్ష



**వరంగల్ వాయిస్, స్టేషన్ ఘన్ పూర్ :** స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గ పరిధిలోని హనుమకొండ జిల్లాకు సంబంధించిన ధర్మసాగర్, వేలేరు మండలాల అభివృద్ధికి అధికారులు తోడ్పాటునందించాలని స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కోరారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో కలెక్టర్ పి.ప్రావీణ్యతో కలిసి ధర్మసాగర్, వేలేరు మండలాలకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలపై జిల్లా, మండల స్థాయి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా రెవెన్యూ, పంచాయతీరాజ్, రోడ్లు భవనాల శాఖ, విద్యుత్తు, మిషన్ భగీరథ, వైద్య ఆరోగ్య, విద్య తదితర శాఖలకు సంబంధించిన వివరాలను ఆయా శాఖల అధికారులను ఎమ్మెల్యే, కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ ధర్మసాగర్, వేలేరు మండలాల్లో ప్రభుత్వ భూములను సర్వే చేయాలని కోరారు. ప్రభుత్వ భూముల వివరాల నివేదికను అందజేయాలన్నారు. ఈ రెండు మండలాల్లో అక్రమ మైనింగ్ జరగకుండా అధికారులు పకడ్బందీగా చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ భూములు ఎక్కడ కూడా ఆక్రమణకు గురి కాకుండా అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. భూముల సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను అధికారులు వెంటనే పరిష్కరించాలన్నారు. వేలేరు మండలానికి సంబంధించి తహసిల్దార్, మండల పరిషత్ కార్యాలయాల ఏర్పాటుకు తగిన స్థలాన్ని గుర్తించి నివేదిక అందజేయాలన్నారు. గురుకుల పాఠశాలలకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే వాటికి సంబంధించిన ప్రతిపాదనలను కలెక్టర్ కు అందజేసినట్లయితే అమ్మ ఆదర్శ పాఠశాలల పథకం ద్వారా నిధులను కేటాయిస్తారని తెలిపారు. మిషన్ భగీరథ పథకం గురించి స్పందిస్తూ గ్రామాలు, గ్రామాలకు అనుబంధంగా ఉన్న ఆవాసాలలో ఎక్కడ కూడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా తాగునీటి సౌకర్యం ప్రతిరోజు అందే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. గ్రామాలలో పారిశుద్ధ్య నిర్వహణ ఎప్పటికప్పుడు నిర్వహించాలని, రాబోయే దసరా, దీపావళి పండుగల సందర్భంగా రహదారులు పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడ కూడా అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా ఉండే విధంగా ఆ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. వేలేరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఉన్నతీకరించడానికి తగిన ప్రతిపాదనలను కలెక్టర్కు అందజేయాలన్నారు. పెద్ద పెండ్యాల, మల్లికుదుర్ల గ్రామాలలోని ఆరోగ్య ఉప కేంద్రాలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలుగా మార్చడానికి తగిన ప్రతిపాదనలు పంపించాలన్నారు. ఈ మండలాల్లో ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ శాఖలకు సంబంధించి నిర్వహిస్తున్న పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ధర్మసాగర్, వేలేరు మండలాలకు వివిధ శాఖల అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని, ప్రజలు ఏవైనా సమస్యలపై వస్తే తక్షణమే వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. అధికారులు సమన్వయంతో నిబద్ధతతో పనిచేసి మంచి గుర్తింపును తెచ్చుకోవాలన్నారు. వేలేరులోని కస్తూర్బా పాఠశాల భవనంపై మరో అంతస్తు నిర్మాణం చేయాలని కేజీబీవీ ప్రిన్సిపల్ కోరగా వెంటనే ఎమ్మెల్యే స్పందించి వాటి నిర్మాణానికి కావాల్సిన నిధులను అందించాలని కలెక్టర్ కు సూచించారు. దీనిపై కలెక్టర్ ప్రావీణ్య వెంటనే స్పందించి ఎస్డీఎఫ్ నుంచి నిధులను కేటాయించి నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు. అధికారులను ఉదేశించి మాట్లాడుతూ అధికారులు నిజాయితీగా నిబద్ధతతో పని చేయాలని సూచించారు. అవినీతికి పాల్పడే అధికారులను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. డబ్బులు ఆశించి ఇబ్బందులకు గురికావద్దని అన్నారు. నిజాయితీగా పని చేసే అధికారులకు తన పూర్తి సహాయ సహకారాలు ఉంటాయాని తెలిపారు. ధర్మసాగర్, వేలేరు మండలాల అభివృద్ధికి కావాల్సిన నిధులను అందజేస్తానని అన్నారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో జరుగుతున్న పనులను నాణ్యతగా, వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు చేపడతానని పేర్కొన్నారు. ఈ సమావేశంలో హనుమకొండ ఆర్డీవో వెంకటేష్, డీఎంహెచ్వో డాక్టర్ లలితా దేవి, డీఈవో వాసంతి, వివిధ శాఖల ఉన్నతాధికారులతో పాటు తహసిల్దార్లు, ఎంపీడీవోలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సీఎంను కలిసిన రాష్ట్ర క్రీడాకారులు

## అభినందించిన రేవంత్ రెడ్డి

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** ఫైడ్ చెస్ ఒలంపియాడ్ లో స్వర్ణపథకాలు సాధించిన తెలంగాణ ఆటగాళ్లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. భారతదేశం తరపున మొదటిసారి స్వర్ణపథకాలు సాధించిన తెలంగాణ ఆటగాళ్లు అర్జున్ (హనుమకొండ) , ద్రోణవల్లి హారిక( ఖమ్మం) తదితరులు శుక్రవారం జూబ్లీహిల్స్ లోని సీఎం నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి చెందిన ఇద్దరు ఆటగాళ్లకు చెరో రూ.25లక్షలు నగదు ప్రోత్సాహకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. అయితే ఈ పోటీలు ఈనెల 10 నుంచి 23 వరకు బడా పెస్ట్, హాంగరీలో నిర్వహించారు.

# ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా సెమినార్

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ప్రపంచ పర్యాటక దినోత్సవాలలో భాగంగా యునైటెడ్ నేషన్స్ వరల్డ్ టూరిజం ఆర్గనైజేషన్ 2024 థీమ్ లైన్ మీద కాకతీయ యూనివర్సిటీ హిస్టరీ అండ్ టూరిజం డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో శుక్రవారం సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాకతీయ యూనివర్సిటీ రిజిస్టర్ ఆచార్య మల్లారెడ్డి, డీన్ ఫ్యాకల్టీ ఆఫ్ సోషల్ సైన్సెస్ మనోహర్, కాకతీయ యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్స్ పుల్లూరి సుధాకర్, అనితారెడ్డి, రమరెడ్డి, చిర్రా రాజు, కూరపాటి వెంకట నారాయణ తదితరులు వేదికను పంచుకున్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com